తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT


## సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుదే - ఎంపీ పుట్టా మహేష్ కుమార్



"సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పెద్ద ఎత్తున పథకాలు అమలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావుకే దక్కుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఎంపీ మహేష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు


సంపుటి 1 సంచిక :165 ఎడిటర్: దాస శ్రీనివాస్ ప్రచురణ: హైదరాబాద్ ఆదివారం 19-01-2025 వెల: 5/రూ.


# హెచ్ఎండీఏ పరిధి మరింత విస్తరణ.. ఆర్ఆర్ఆర్ చుట్టూ 5 కి.మీ. దాకా పొడిగింపు

ప్రస్తుత హెచ్ఎండీఏ పరిధి.. ఏడు జిల్లాలు, 74 మండలాలు, దాదాపు వెయ్యి పంచాయతీలు, 8 కార్పొరేషన్లు, 38కి పైగా మునిసిపాలిటీలతో ఉంది.

# మహానగరం హైదరాబాద్

హైదరాబాద్ బ్యూరో, జనవరి 18 (డైలీ రిపోర్ట్):

రాష్ట్ర రాజధాని నగరం మరింతగా విస్తరించనుంది. త్వరలో నిర్మాణం జరుపుకోనున్న రీజీనల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్)ను కూడా దాటి ముందుకు వెళ్లనుంది. హైదరాబాద్‌తోపాటు మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ) పరిధిలో కేంద్రీకృతమైన అభివృద్ధిని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా హెచ్ఎండీఏ పరిధిని పెంచి.. మరికొన్ని జిల్లాలను చేర్చాలని కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఆర్ఆర్ఆర్‌కు అవతల ఐదు కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏ పరిధి పెరగనుంది. తద్వారా.. ప్రస్తుతం 7,257 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న హెచ్ఎండీఏ పరిధి.. ఏకంగా 12 వేల నుంచి 13 వేల చదరపు కిలోమీటర్ల వరకు పెరిగే అవకాశాలున్నాయి. సుమారు ఐదారు వేల చదరపు కిలోమీటర్ల పరిధి అదనంగా పెరగనుంది. దాదాపు 17 ఏళ్ల తర్వాత హెచ్ఎండీఏ పరిధి పెరగనుండడంతో హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న పది జిల్లాల్లో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుంది. ఇప్పటికే రీజినల్ రింగ్ రోడ్డు రాకతో శివారు ప్రాంతాల భూములకు డిమాండ్ పెరగగా.. హెచ్ఎండీఏ పరిధి పెరుగుతుండడం మరింత అభివృద్ధికి బాటలు వేయనుంది. త్వరలో హెచ్ఎండీఏ బోర్డులో, రాష్ట్ర క్యాబినెట్‌లో చర్చించి విస్తరణ ప్రతిపాదనల్ని ఆమోదించే అవకాశాలున్నాయి.



హెచ్ఎండీఏ పరిధి మరింత విస్తరణ.. పరిధి ఇవే

**జిల్లా హెచ్ఎండీఏలోకి వచ్చే మండలా ఇవే...**

- హైదరాబాద్ 16
- రంగారెడ్డి 27
- మేడ్చల్ మల్కాజిగిరి 15
- సంగారెడ్డి 11
- యాదాద్రి భువనగిరి 10
- నల్లగొండ 6
- మెదక్ 6
- సిద్దిపేట 6
- వికారాబాద్ 5
- మహబూబ్‌నగర్ 3
- నాగర్‌కర్నూల్ 1

తెలుగు దినపత్రిక
డైలీ రిపోర్ట్
DAILY REPORT
ఆదివారం: 19-01-2025

# రేప్ కేసులో సంజయ్ రాయ్ దోషి




## సంజయ్ రాయ్‌ను దోషిగా తేల్చిన సీల్దా కోర్టు

**కోల్ కతా బ్యూరో, జనవరి 18 (డైలీ రిపోర్ట్):**

దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన జూనియర్ డాక్టర్ 'అభయ' దారుణ హత్య కేసుపై శనివారం కోల్‌కతా నగర న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ఆర్‌జీ కర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆస్పత్రిలో విధులు నిర్వర్తించే ఆమెపై అత్యాచారం, ఆపై హత్య చేసిన కేసులో అక్కడి పనిచేసే సంజయ్ రాయ్ దోషి అని ప్రకటించింది. ఇందుకు విధించే శిక్షను సోమవారం వెల్లడించనుంది. 162 రోజుల పాటు రహస్య విచారణ జరిపిన అనంతరం సేల్దాలోని అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి అనిర్బన్ దాస్ ఈ మేరకు నిర్ణయాన్ని వెలువరించారు. నేర తీవ్రతను పరిశీలిస్తే మరణశిక్షగానీ, యావజ్జీవ కారాగార శిక్షగానీ విధించే అవకాశం ఉంది. గత ఏడాది ఆగస్టు 9న ఆస్పత్రిలో ఆన్ డ్యూటీ డాక్టర్‌గా విధులు నిర్వర్తించి రాత్రి సెమినార్ హాల్‌లో నిద్రిస్తున్న 31 ఏళ్ల ఆ మెడికోపై వేకువ జాము నాలుగు గంటల సమయంలో సంజయ్ రాయ్ అత్యాచారం చేసి, అనంతరం గొంతు పిసికి హత్య చేసినట్టు రుజువయిందని జడ్జి తెలిపారు. అతడు సమీప పోలీసు స్టేషన్‌లో 'సివిక్ వాలంటీరు'గా పనిచేసేవాడు. బందోబస్తు నిమిత్తం ఆ ఆస్పత్రిలో నియమించగా ఈ దారుణానికి పాల్పడ్డాడు. అతడిపై భారత న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్ 64 (రేప్), 66 (మరణానికి కారణమయినందుకు శిక్ష), సెక్షన్ 103(1) (హత్య)ల కింద కేసు నమోదయింది. ఈ అభియోగాలను కేసు దర్యాప్తు చేసిన సీబీఐ నిరూపించిందని జడ్జి తెలిపారు. ముద్దాయి తన వాదనను వినిపించేందుకు సోమవారం ఉదయం 12.30 గంటలకు అవకాశం ఇస్తారు. తర్వాత తీర్పు ప్రకటిస్తారు.

# పవన్, లోకేశ్‌తో బండి సంజయ్ చిట్‌చాట్..

**ఉండవల్లి బ్యూరో, జనవరి 18 (డైలీ రిపోర్ట్):**

కేంద్రమంత్రి అమిత్ షా ఏపీ పర్యటన సందర్భంగా మరో మంత్రి బండి సంజయ్ కూడా ఆయన వెంట వచ్చారు. ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసం వద్ద డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో సంజయ్ కాసేపు ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆయన తన 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో పోస్ట్ చేశారు.ఇక రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ ఘనస్వాగతం పలికారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు.



డైలీ రిపోర్ట్ DAILY REPORT
ఆదివారం: 19-01-2025

# సిద్ధిపేటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని సిద్దిపేట గాంధీ చౌక్ వద్ద తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు శనివారం నిర్వహించారు.




సిద్ధిపేట , (డైలీ రిపోర్ట్) , జనవరి 18 :

మాజీ ముఖ్య మంత్రి , దివంగత నేత ఎన్టీఆర్ 29 వ వర్ధంతిని సిద్దిపేట గాంధీ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు , నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ టీడీపీ పార్లమెంటు అడ్ హాక్ కమిటీ మెంబర్ గుడిమల్ల సత్తయ్య నేతృత్వం వహించారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. ప్రజల్లో చైతన్యం తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ ను తెలుగు జాతి ఎప్పటికీ మరవడాన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు తాటికొండ రమేష్ , పెరక కిషన్ , సతీష్ గౌడ్ , మాచవరం వెంకటేశ్వరరావు , ఎండి గౌస్ మియా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ వినాయకుడిని దర్శించుకున్న శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్





శంకర్‌పల్లి: జనవరి 18: (డైలీ రిపోర్ట్):

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో గల గణేష్ గడ్డలోని వినాయకుడికి శనివారం శంకర్‌పల్లి మున్సిపల్ రెండవ వార్డు కౌన్సిలర్ బిసోల్ల సంధ్యారాణి అశోక్ కుమార్ కుటుంబ సభ్యులతో స్వామివారికి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పట్టణ, వార్డు ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, స్వామివారిని కోరుకున్నట్టు పేర్కొన్నారు

తెలుగు దినపత్రిక డైలీ రిపోర్ట్ DAILY REPORT
ఆదివారం: 19-01-2025

# శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన ముస్లిం మత పెద్దలు



**శంకర్పల్లి జనవరి 18:(డైలీ రిపోర్ట్):**

శంకర్‌పల్లి పట్టణ పరిధిలో ఇటీవల ఇజ్తేమా కార్యక్రమం సక్సెస్ ఫుల్ గా జరిగింది. అందుకుగాను శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ ను పురపాలక సంఘం కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో మాజీ ఎంపీటీసీ ఎజాస్, సమీ, అస్లాం ఉన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

---

# కేటీఆర్ పేద రైతు కోసం చేసే కొంగ జపాలను రైతులు నమ్మరు:

## రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీంభరత్

**శంకర్పల్లి జనవరి 18:(డైలీ రిపోర్ట్):**

పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు కనీసం రైతు పేరు ఉచ్చరించడం నామోషీగా భావించిన హైటెక్ కేటీఆర్, ఇప్పుడు రైతుల కోసం దీక్షలు చెయ్యడం సిగ్గు చేటని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి భీమ్ భరత్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ

గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన రైతు ఆత్మహత్యల పై ప్రజలకు బేషరతుగా కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. రైతుబంధు పేరుతో బలిసిన భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజాధనం దోచి పెట్టినప్పుడు నోరు మెదపని కేటీఆర్, తన అవినీతి బట్ట బయలు కావడంతో ప్రజల దృష్టి మళ్లించడానికి తనకు ఏ మాత్రం అవగాహన లేని, రైతు సమస్యల పై ధర్నాలు, రాస్తా రోకోలు చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు.



తన బినామీలైన రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం పెద రైతులను భయభ్రాంతులను చేసి, చేవెళ్లతో సహా తెలంగాణ రాష్ట్రం అంతటా సాగు భూములు దోచుకున్న కేటీఆర్ లాంటి రైతు ద్రోహులు, అందుకు సహకరించి, ఆ దోపిడీలో భాగ స్వాములుగా మారిన నాయకులంతా చేవెళ్ల గడ్డ శాబాద్ లో దొంగ దీక్షలు చేస్తున్న భూ దోపిడీ దారులైన నాయకులు ముందుగా వారు పేద రైతులను బెదిరించి దోచుకున్న భూములను స్వచ్ఛందంగా పేదలకి తిరిగి ఇచ్చి వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే రైతులు తిరగబడతారని హితవు పలికారు.

డైలీ రిపోర్ట్ DAILY REPORT
ఆదివారం: 19-01-2025

# కేటిఆర్ అబద్ధం చెప్పడం మానుకోవాలి

## కేటీఆర్ వ్యాఖ్యలపై గాంధీభవన్ లో మీడియా సమావేశం




**శంకర్ పల్లి జనవరి 18:(డైలీ రిపోర్ట్):**

- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.
- ప్రతి రైతుకు రైతు భరోసా గా ఎకరాకు ఏటా 12 వేల రూపాయలు అందిస్తాం.
- వచ్చే జనవరి 26 రిపబ్లిక్ డే నాడు రైతులందరి ఖాతాలో మొదటి విడతగా ఎకరాకు 6000 రైతు భరోసా వేస్తాం.
- ఏడాది కాలంలోనే 54 వేల కోట్ల నిధులను వ్యవసాయ రంగానికి అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది.
- 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది అన్నారు.
- ఎకరాకు 15000 రైతు భరోసా ఇచ్చేవాళ్లం మీరు చేసిన 7 లక్షల కోట్ల అప్పులకు నెలకు కోట్లు వడ్డీ కట్టలేక ప్రభుత్వం తల్లడిల్లి పోవాల్సి వస్తుంది.
- రిపబ్లిక్ డే నుండి అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నాం.
- ప్రతి ఏటా నాలుగు లక్షల 50వేల మంది అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నాం.
- మీరు చేసేది రైతుల కోసం కాదు.
- మీరు చేసిన తప్పులను కప్పిపుచ్చుకుంటూ ఉనికిని కాపాడుకునేందుకు చేస్తున్న దొంగదీక్షలు మానుకోవాలి.
- గత 10 ఏళ్లలో నిరుద్యోగులను వీధిన పడేసి TSPSC ని మీరు అస్తవ్యస్తం చేస్తే, అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే CM రేవంత్ రెడ్డి గారు 55 వేల పోస్టులను భర్తీ చేశారు.
- 200 యూనిట్ల వరకు ప్రతి ఇంటికి ఉచిత కరెంటు ఇస్తే,
- మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, ఉచిత బస్సును ఇస్తే మీరు ఓర్వలేక పోతున్నారు.
- గతంలో ఎప్పుడు లేని విధంగా విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం జరిగింది.
- ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం.

**శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, టిపిసిసి మీడియా& కమ్యూనికేషన్స్ చైర్మన్ సమ రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు.**

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేరిలింగంపల్లి జనవరి 18:(డైలీ రిపోర్ట్):**

**అన్నమయ్య పురంలో శనివారం కూచిపూడి నృత్య ప్రదర్శన వైభవంగా నిర్వహించారు.డా. శోభా రాజు ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నమ నృత్యార్చనలో నిత్యశ్రీ డాన్స్ అకాడమీ నృత్య గురువు "రజిత శేఖర్" మరియు వారి శిష్య బృందం "మేధశ్విని, అరుషి, వి. శాన్వి, రోషిణి, రీతు, ఏ. శాన్వి, అభినేత్రి, శ్రీవల్లి, డి. సహస్య, హన్విత, ఆధ్య" సంయుక్తంగా "సీతా రాముల కళ్యాణం, మహా గణపతిం, రాముడు రాఘవుడు, సీతా స్వయంవరం, జన్మజన్మల, శుద్ధ బ్రహ్మ, రామచంద్రుడితడు, రామన్న రాముడు, రామచంద్రాయ జనక, రామ శ్రీ రామ (కోలాటం)" అనే ప్రఖ్యాత సంకీర్తనలకు తమ కూచిపూడి నృత్య ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. కళాకారులను సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్, శోభా రాజు జ్ఞాపికలతో సత్కరించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతులు అందించి విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.**



# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు

మాదాపూర్ లోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నిర్మల ప్రభాకర్ , డైరెక్టర్ కనక దుర్గ నృత్య విభావరి, పాలక మండలి శ్రీ పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది, శ్లోకం, వినాయక స్తోత్రం, లింగాష్టకం, అన్నమాచార్య కీర్తన, అలరులుకురియగా, శబ్దం, ఘంటము పూయరుగా, జతిస్వరం, అయిగిరినందిని అంశాలను సంహిత, సహస్ర, పూర్వి, రితిక, దిత్య, ఆధ్య, కనిష్క, నికిత, నక్షత్ర, ఆరోహి, కృతిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.





**ప్రముఖ నాట్య గురువులు ఓలేటి రంగమని, నిర్మల విశ్వేశ్వర రావు, జి వెంకట్ రెడ్డి, జి వి ఆర్ ఫౌండేషన్ చైర్మన్, డాక్టర్ కుసుమ భోగరాజు , కుసుమ కమలరత్నం మెమోరియల్ ట్రస్ట్ వారు అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.**

శేరిలింగంపల్లి జనవరి 18:(డైలీ రిపోర్ట్):